క్లుప్తంగా

శానిటేషన్ పనులు ముమ్మరం చేయాలి

దుమ్ముగూడెం: శ్రీ సీతారామచంద్రస్వామి వారి కల్యాణ మహోత్సవం సందర్భంగా పర్ణశాలలో శానిటేషన్ పనులు ముమ్మరం చేయాలని జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్ ఆదేశించారు. గురువారం పర్ణశాల గ్రామంలో పర్యటించి అక్కడ చేపట్టిన శానిటేషన్ పనులను పరిశీలించారు. కల్యాణం నాటికి పనులన్నీ పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు.అనంతరం చిన్ననల్లబల్లి పంచాయతీని సందర్శించి డంపింగ్ షెడ్, వైకుంఠధామాలను పరిశీలించి తగు సూచనలు చేసి పంచాయతీ రికార్డులను పరిశీలించారు.ఎంపీఓ ముత్యాలరావు, పంచాయతీ కార్యదర్శులు ప్రసాద్‌రెడ్డి, శోభారాణి పాల్గొన్నారు.

వాహన పత్రాలు సక్రమంగా ఉండాలి

దుమ్ముగూడెం: వాహనాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలన్నీ సక్రమంగా ఉంచుకుని ప్రయాణించాలని భద్రాచలం ఎంవీఐ తోట తిరుపతిరావు సూచించారు. గురువారం లక్ష్మీనగరం గ్రామంలో ఆర్టీఏ, ఆర్టీసీ అధికారులు సంయుక్తంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకుని స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. .వాహనానికి సంబంధించిన పత్రాలు వాహనంలో ఉండేలా చూసుకుని ప్రయాణాలు చేయాలని, ఆటోలు అధిక లోడ్‌లతో ప్రయాణిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

రోజు విడిచి రోజు తాగునీటి సరఫరా

దమ్మపేట : మిషన్ భగీరథ తాగునీటి సరఫరా రోజువిడిచి రోజు రాత్రి వేళలో చేయనున్నట్లు ఏఈ శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కుమ్మరిగూడెంలోని దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద నిర్మించిన మిషన్ భగీరథ పంప్‌హౌస్‌లో ఇసుక పూడిక పేరుకుపోయిందని, దీనిని 20 రోజులపాటు పగటిపూట మరమ్మతులు చేపడతామని పేర్కొన్నారు. గండుగులపల్లి పంప్‌హౌస్ నుండి రోజువిడిచి రోజూ నీటి సరఫరా జరుగుతుందని తెలిపారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

అశ్వాపురం: మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో దోభీ ఘాట్ చుట్టూ ఉన్న మూడెకరాల రజకుల భూమిలో రజకులు ఇళ్లు కట్టుకునేందుకు స్థలాలు ఇవ్వాలని కోరుతూ రజకులు గురువారం తహసీల్దార్ కార్యాలయంలో ఆర్‌ఐ నాగమణికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చాకలి ఎస్సీ సాధన సమితి అధ్యక్షుడు చిన్నూరి రమేష్, రజకులు కుమ్మరికుంట్ల సత్యం, వెంకన్న, కృష్ణమూర్తి, ప్రభాకర్, వెంకటేష్, రమేష్, సైదులు పాల్గొన్నారు.

బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్‌గా రఘు

మణుగూరు రూరల్: బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇన్‌చార్జ్‌గా పగిడేరు గ్రామానికి చెందిన నల్లగట్ల రఘును నియమిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ గురువారం నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ.. జిల్లాలో బీఎస్పీ బలోపేతానికి శాయశక్తులా పని చేస్తానని, రాబోయే ఎన్నికల్లో బీఎస్పీ అత్యధిక స్థానాల్లో గెలుపొందడం ఖాయమన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలని ఆందోళన

చర్ల: మండలంలోని బోదనెల్లి పంచాయతీలోని చింతగుప్పలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం గ్రామస్తులు గ్రామంలోని ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. గ్రామంలో ఉన్న రక్షిత మంచినీటి పథకానికి మిషన్ భగీరథ పథకం నీళ్లు రావడం లేదని, ఆర్ కొత్తగూడెంలో ఉన్న ప్రధాన సంప్‌నకు కేవలం రెండు కిలోమీటర్ల దూరమే ఉన్నప్పటికీ ఇక్కడిని రెండేళ్లుగా నీళ్లు రావడం లేదని, పలుమార్లు అధికారులకు విన్నవించినప్పటికీ పట్టించుకోవడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించకుంటే ఎంపీడీఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

యువకుడి ఆత్మహత్యపై కేసు నమోదు

బూర్గంపాడు: కుటుంబ కలహాల నేపథ్యంలో మనస్తాపం చెంది యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటనపై గురువారం కేసు నమోదయింది. పోలీసుల కథనం ప్రకారం... పాల్వంచ మండలం నాగారం గ్రామానికి చెందిన ఎడారి రాజేష్(28)కు కుక్కునూరుకు చెందిన యువతితో ఏడాది క్రితం వివాహమైంది. భార్యాభర్తల మధ్య గొడవలు జరగ్గా బుధవారం పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీ పెట్టారు. ఈ క్రమంలో సుధాకర్ అనే వ్యక్తి రాజేష్‌ను తిట్టి బెదిరించినట్లు తెలిసింది. ఈ సమయంలోనే రాజేష్ భార్య పంచాయితీ నుంచి వెళ్లి ఆటోలో కుక్కునూరుకు బయల్దేరింది. దీంతో రాజేష్ ఆమెను బతిమిలాడుతూ బూర్గంపాడు వరకు అనుసరించాడు. వినకుండా వెళ్లిపోవడంతో సంజీవరెడ్డిపాలెం గ్రామం వద్ద బుధవారం రాత్రి పురుగుల మందు తాగి, ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మణుగూరు టు మిట్టగూడెం

వయా భద్రాచలం

- ఎట్టకేలకు బాలుర డిగ్రీ కళాశాల తరలింపు
- రెండు, మూడు రోజుల్లో తరగతుల ప్రారంభానికి ఏర్పాట్లు
- నియోజకవర్గంలో గిరిజన యువతకు చేరువలో ఉన్నత విద్య


అశ్వాపురం మండలం మిట్టగూడెంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు సిద్ధమైన భవనం

అశ్వాపురం: భద్రాచలంలో గత నాలుగేళ్లుగా కొనసాగుతున్న ప్రభుత్వ బాలుర గురుకుల డిగ్రీ కళాశాలను అశ్వాపురం మండలంలోని మిట్టగూడెంకు తరలించారు. పినపాక నియోజకవర్గానికి 2017లో మంజూరైన గురుకుల డిగ్రీ కళాశాలను తొలుత మణుగూరులో రెండేళ్లు కొనసాగించారు. అయితే, అక్కడి అద్దె భవనంలో సరైన వసతులు లేకపోవడంతో విద్యార్థుల ఇబ్బందుల దృష్ట్యా భద్రాచలానికి తరలించారు. ఇప్పటి వరకు భద్రాచలంలోనే కళాశాలను కొనసాగిస్తుండగా, పినపాక నియోజకవర్గానికి మంజూరైన కళాశాలను ఈ నియోజకవర్గంలోనే ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో కలెక్టర్ ఆదేశాల మేరకు అశ్వాపురం మండలం మిట్టగూడెంకు తరలించారు. ప్రస్తుతం ఇక్కడ భవనాన్ని అద్దెకు తీసుకోగా.. వసతి గృహంతో పాటు తరగతుల నిర్వహణకు ఉపయోగించనున్నారు. ఇప్పటికే భద్రాచలం నుంచి సామగ్రి తరలింపు పూర్తయింది.

త్వరలోనే నూతన భవనం

డిగ్రీ కళాశాలలో ప్రస్తుతం 348 మంది విద్యార్థులు ఉన్నారు. ఐటీడీఏ పీఓ గౌతమ్ పొట్రు ఆదేశాల మేరకు ఏజెన్సీ ప్రాంతమైన పినపాక నియోజకవర్గంలోని గిరిజన విద్యార్థులకు డిగ్రీ చదువును చేరువ చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈమేరకు నూతన భవనం నిర్మిస్తుండగా, వచ్చే విద్యాసంవత్సరం నాటికి ఇది అందుబాటులోకి రానుంది. అప్పటి వరకు వసతి గృహంలో తరగతులు నిర్వహించనున్నారు. ప్రస్తుత భవనంలో విద్యార్థులకు అనువుగా ఉండేందుకు చిన్నచిన్న మార్పులు చేస్తున్నారు. పనులు పూర్తయ్యాక రెండు, మూడు రోజుల్లో విద్యార్థులకు ఇక్కడే తరగతులు బోధించనున్నారు.

రెండు రోజుల్లో తరగతులు



భద్రాచలంలో ఉన్న ప్రభుత్వ బాలుర గురుకుల డిగ్రీ కళాశాలను ఉన్నతాధికారుల ఆదేశాలతో మిట్టగూడెంకు తరలించాం. కళాశాల సామాగ్రి తరలింపు పూర్తయింది. రెండు మూడు రోజుల్లో తరగతులు మొదలుపెడతాం. గిరిజన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

– స్వప్నకుమారి, ప్రిన్సిపాల్, బాలుర గురుకుల డిగ్రీ కళాశాల

కళాశాల తరలింపు సంతోషం



భద్రాచలంలో ఉన్న బాలుర గురుకుల డిగ్రీ కళాశాల అశ్వాపురం మండలం మిట్టగూడెంకు తరలించడం సంతోషకరం. గురుకుల డిగ్రీ కళాశాల ఏర్పాటుతో దూర ప్రాంతాలకు వెళ్లే ఇబ్బంది లేకుండా ఇక్కడే చదువుకోవచ్చు. కళాశాలలో అన్ని వసతులు కల్పించి మెరుగైన విద్య అందించాలి.

– సప్కా సూర్య, ఇంటర్ సెకండియర్, పాములపల్లి

విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుంది



అశ్వాపురం మండలం మిట్టగూడెంలో ప్రభుత్వ బాలుర గురుకుల డిగ్రీ కళాశాల ఏర్పాటుచేయడం ఈ ప్రాంత విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుంది. గతంలో మణుగూరులో ఏర్పాటు చేసినప్పుడు సరైన వసతులు కల్పించలేదు. ఇక్కడైనా అన్ని వసతులు కల్పించి అధ్యాపకులను నియమించాలి.

– బండ్ల మునీశ్వరరావు, గొందిగూడెం

ముత్యాలమ్మ తల్లి ఆలయానికి పాలక మండలి

- చైర్మన్ రమాదేవి, సభ్యుల ప్రమాణ స్వీకారం


ప్రమాణ స్వీకారం చేసిన చైర్మన్, పాలక మండలి

అశ్వారావుపేటరూరల్: మండలంలోని వినాయకపురం గ్రామ శివారు శ్రీ చిలకలగండీ ముత్యాలమ్మ తల్లి ఆలయానికి అధికారులు పాలకమండలిని నియమించారు. తెలంగాణ, ఏపీ రాష్ట్రాల సరిహద్దులోని ఈ ఆలయానికి ఎన్నో దశాబ్దాల చరిత్ర ఉండగా, ఏటా ఉగాది సందర్భంగా జరిగే ఐదు రోజుల జాతరకు మూడు లక్షలకు పైనే భక్తులు వస్తుంటారు. కాగా ఈ ఆలయాన్ని 2007లో దేవాదాయ శాఖకు అప్పగించింది. ఆలయ తొలి చైర్మన్‌గా వినాయకపురానికి చెందిన నల్లపు వెంకటరమణను నియమించగా, 2018లో ఇదే గ్రామానికి చెందిన ఉప్పల మహేశ్వరరావు నియమితులయ్యారు. అయితే, ఆయన 2019లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, నేటి వరకు చైర్మన్ పదవి ఖాళీగానే ఉంది. ఈమేరకు శ్రీ చిలకలగండీ ముత్యాలమ్మ తల్లి ఆలయానికి తొలిసారిగా ఓ మహిళకు చైర్మన్‌గా అవకాశం కల్పించారు. స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సిఫారసుతో బీఆర్‌ఎస్ నాయకుడు బిర్రం వెంకటేశ్వరరావు సతిమణి బిర్రం రమాదేవిని చైర్మన్‌గా, పాలక మండలి సభ్యులుగా ఉప్పల నాగ మహేశ్వరరావు, లోకం అశ్విని కుమార్, తుతక మాధవి, చిట్టిబాబు, వేల్పుల రవి, తెల్లం రాముడును నియమించారు. ఈమేరకు పాలక మండలి బాధ్యులతో ఆలయంలో దేవాదాయ శాఖ కొత్తగూడెం డివిజనల్ పర్యవేక్షకులు బేల్‌సింగ్ గురువారం ప్రమాణ స్వీకారం చేయించారు. ఈఓ బి.సూర్యప్రకాశ్‌రావు, అర్చకులు ప్రసాద్ పాల్గొన్నారు.

పులుసుబొంత ప్రాజెక్టు పట్టదా?

కరకగూడెం: బీడు భూములను సస్యశ్యామలం చేసి రైతుల సాగు కష్టాలను దూరం చేసే పులుసుబొంత ప్రాజెక్టు నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టాలని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ అన్నారు. ఈ మేరకు ఆయన గురువారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ... మండల పరిధిలోని నర్సాపురం పెదవాగుపై ప్రాజెక్టు నిర్మిస్తామని పలుమార్లు సర్వేలు, సమావేశాలతో కాలయాపన చేస్తున్నారన్నారు. సర్పంచ్ తోలెం నాగేశ్వరరావు, పార్టీ మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు నాగబండి వెంకటేశ్వర్లు, సాగర్, చందా వెంకటరత్నమ్మ, మండల కార్యదర్శి షేక్ రఫీ పాల్గొన్నారు.

అవగాహన లేక కిడ్నీ సమస్యలు

భద్రాచలంటౌన్: కిడ్నీలపై చాలా మందిలో అవగాహన లేకనే కిడ్నీ సమస్యలతో బాధపడుతుంటారని భద్రాచలం ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ ముదిగొండ రామకృష్ణ అన్నారు. ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా గురువారం ఆస్పత్రిలోని డయాలసిస్ వార్డులో కేక్ కట్ చేసి రోగులకు పండ్లు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ మేనేజర్ సుమన్, నర్సింగ్ సూపరింటెండెంట్ రాజేశ్వరి యశోద, యూనిట్ ఇన్‌చార్జ్ అనూష, హెడ్ నర్సులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

మణుగూరు రూరల్ : సింగరేణి సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ సభ్యులు వై.రాంగోపాల్ డిమాండ్ చేశారు. భూపాలపల్లిలో జరిగిన యూనియన్ రెండో మహాసభలో కేంద్ర కమిటీ సభ్యులుగా ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి వై.రాంగోపాల్, ఆదర్ల సురేందర్, ఏ ప్రవీణ్, పి రవి, ఎర్రయ్యలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాంగోపాల్ మాట్లాడుతూ.. కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని, హై పవర్ కమిటీ వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి చేపట్టబోయే పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

పరీక్షలకు సన్నద్ధం కావాలి

దుమ్ముగూడెం: త్వరలో జరగబోయే ఇంటర్ పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధం కావాలని ప్రిన్సిపాల్ ఎల్.వెంకటేశ్వర్లు విద్యార్థులకు సూచించారు. గురువారం దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో వీడ్కోలు, క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రవికుమార్ మాట్లాడుతూ... విద్యార్థులు సమాజ నిర్మాతలుగా బాధ్యత తీసుకుని జీవితం పట్ల బాధ్యతలో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, గ్రామస్తులు కొత్తూరి సీతారామరావు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ..

అశ్వాపురం: మండల పరిధిలోని పలు బాధిత కుటుంబాలను పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం పరామర్శించారు. డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, ఎంపీపీ ముత్తినేని సుజాత, నెల్లిపాక పీఏసీఎస్ అధ్యక్షుడు తుక్కాని మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీ కమటం నరేష్, నాయకులు ముత్తినేని వాసు, సత్యనారాయణరెడ్డి, వీరభద్రం, నెహ్రూ, పర్వత నరేష్ తదితరులు ఉన్నారు.

చెత్త తొలగింపు



సాక్షి ఎఫెక్ట్..

మణుగూరుటౌన్: మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్యనగర్‌లో రైసుమిల్లు సమీపంలో 'పేరుకుపోయిన చెత్త' అనే శీర్షిక పేరుతో అటెన్షన్ ప్లీజ్‌లో ప్రచురితమైంది. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ స్పందించి పేరుకుపోయిన చెత్త పూర్తిగా తొలగింపజేశారు. అయినప్పటికీ ప్రజలు అక్కడ చెత్త వేస్తున్నారని, ఇప్పటికైనా అక్కడ ఎవరు చెత్త వేయ్యొద్దని హెచ్చరించారు.

కుట్టు మిషన్ల పంపిణీ

బూర్గంపాడు: ఐటీసీ అనుబంధ రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా ఆధ్వర్యంలో గురువారం మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళలు స్వశక్తితో ఆర్థికాభివృద్ధి సాధించేందుకు కుట్టుమిషన్లు అందిస్తున్నట్లు రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు టీఎస్ భాస్కర్‌రావు, డా విజయ్‌కుమార్‌లు అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు షేక్ బాషా, సాయిరాం, మరదాన శ్రీనివాస్, గిరీష్, బసప్ప రమేష్, సుధాకర్‌రెడ్డి, భద్రాద్రి మహిళా సమితి సునీత మొహంతి, రష్మి, పుష్ప, లక్ష్మీ, గాయత్రి, మాధవి, అమ్మ చారిటీస్ ట్రైనింగ్ సభ్యులు పప్పుల జయ పాల్గొన్నారు.

ఆటోలపై అదనపు పన్నులు

చంద్రుగొండ : ఆటోకార్మికుల సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని ఏఐటీయూసీ అనుబంధ ఆటోవర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కంచర్ల జమలయ్య డిమాండ్ చేశారు. మండలంలో గురువారం పర్యటించిన ఆయన ఈ నెల 14న, చంద్రుగొండలో ఏర్పాటు చేసిన మండల మహాసభను జయప్రదం చేయాలని ఆటో కార్మికులకు పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా రూ. 5 కోట్లు అదనంగా పన్నులు వసూలు చేయాలని ప్రభుత్వం రవాణాశాఖకు ఆదేశించడం సరికాదన్నారు. దీంతో ఆటోలపై రవాణాశాఖాధికారులు అదనపు పన్నులు విధిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గార్లపాటి రామనాథం, జడ శ్రీను, బొర్రా కేశవులు, కృష్ణ, ఎండి.జహీర్‌హుసేన్, రాధాకృష్ణ, షాకీర్, షరీఫ్, సుధాకర్, అన్నమయ్య, లక్ష్మినారాయణ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే మహిళా సాధికారత


బూర్గంపాడు: సన్మానిస్తున్న నాయకులు


మణుగూరు రూరల్ : ఐఎంఏ ఆధ్వర్యంలో..

బూర్గంపాడు: కాంగ్రెస్ పార్టీ పాలనతోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న అన్నారు. బూర్గంపాడులోని పార్టీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావు, టీపీసీసీ సభ్యులు చందా సంతోష్‌కుమార్, తాళ్లూరి చక్రవర్తి, మారం వెంకటేశ్వరరెడ్డి, యారం పిచ్చిరెడ్డి, బీరం సుధాకర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, భజన నర్సింహారావు, పందాల సరిత, ఎస్.గౌరి, పుట్టి చంద్రకళ, బర్ల సంధ్య, కనుమల్ల వెంకటనర్సమ్మ, తోకల పున్నమ్మ, పొట్టి మాణిక్యం, శ్రీలక్ష్మీ, మందా సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ఐఎంఏ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

మణుగూరు రూరల్ : ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో కేక్‌ను మహిళా వైద్యులు కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఐఎంఏ మండల అధ్యక్ష, కార్యదర్శులు మధుసూదన్‌రావు, బుడగం రామకృష్ణ, కోశాధికారి డాక్టర్ వీరశేఖర్, జయశ్రీ, బాలకృష్ణ, శశిధర్, రాకేష్, భవాని, సుధ, శిరీష, వెంకటేష్, కళ్యాణి, సురేష్ పాల్గొన్నారు.

ఉజ్వల భవిష్యత్‌కు కష్టపడి చదవాలి


ఎమ్మెల్యే రేగాను సన్మానిస్తున్న దృశ్యం

మణుగూరు రూరల్ : ఉజ్వల భవిష్యత్ కోసం విద్యార్థులు కష్టపడి చదవాలని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. గురువారం సమితిసింగారంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫేర్‌వెల్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే రేగా కాంతారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే రేగాకు కళాశాల యాజమాన్యం, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం సీఎం కేసీఆర్ విద్య, వైద్య రంగాలను అత్యధిక ప్రాధన్యతనిస్తూ, అధిక నిధులను కేటాయిస్తున్నారన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తూ ప్రభుత్వ విద్యాలయాలను అభివృద్ధి చేస్తోందన్నారు. అనంతరం విద్యార్థులకు స్టడీ మెటిరియల్ పంపిణీ చేశారు. రేగాకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పోశం నరసింహరావు, ఎంపీపీ కారం విజయకుమారి, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపల్, సింగరేణి పాఠశాల హెచ్‌ఎం స్వరూపరాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో సత్ప్రవర్తనతో మెలగాలి


కౌన్సెలింగ్ ఇస్తున్న ఏఎస్పీ పారితోష్ పంకజ్

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని రౌడీ షీటర్లు సమాజంలో సత్ప్రవర్తనతో మెలగాలని భద్రాచలం ఏఎస్పీ పారితోష్ పంకజ్ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణాలో స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు గురువారం ఆయన కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గొడవలకు దూరంగా వుంటు శాంతి భద్రతల సమస్యలకు సహకరించాలని, మంచి పవర్తన ఉన్న వారిపై రౌడీషీట్లను ఎత్తివేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ నాగరాజు రెడ్డి, ఎస్సై మధు ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థికసాయం

చంద్రుగొండ : అనారోగ్యంతో ఇటీవలకాలంలో మృతి చెందిన వారి కుటుంబాలకు ఎంపీ నామా నాగేశ్వరరావు ఆదేశాల మేరకు గురువారం మండల బీఆర్‌ఎస్ నాయకులు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్‌ఎస్ నాయకులు దార వెంకటేశ్వరరావు, మెడా మోహన్‌రావు, గుగులోతు శ్రీనివాస్,బాబురావు, భీలు, ప్రవీణ్‌ప్రకాష్, వెంకటరత్నం, పాతల్‌సింగ్ పాల్గొన్నారు.

నిర్మాణమే కాదు.. వాడకం ఉండాలి

చంద్రుగొండ: మరుగుదొడ్ల నిర్మాణాలే కాదు వాటి లబ్ధిదారులు ఉపయోగించేలా వారికి అవగాహన కల్పించాలని స్వచ్ఛభారత్ ట్రైనర్ సునీల్ అన్నారు. మండలకేంద్రం చంద్రుగొండలోని రైతువేదికలో స్వచ్ఛభారత్ మిషన్‌పై గ్రామకార్యదర్శులు, సర్పంచ్‌లకు గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ అన్నపూర్ణ, ఎంపీఓ తోట తులసీరాం, సర్పంచ్‌లు, జీపీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పోడు హక్కుపత్రాలు ఇవ్వాలి


ఆందోళన నిర్వహిస్తున్న నాయకులు

చర్ల: చర్ల మండలంలోని వలస ఆదివాసీ గ్రామాల్లో ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో గురువారం చర్లలో ఆందోళన నిర్వహించారు. స్థానిక అంబేడ్కర్ సెంటర్ నుంచి తహసీల్ వరకు ర్యాలీ నిర్వహించిన ఆదివాసీలు తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కెచ్చెల రంగారెడ్డి మాట్లాడారు. వలస ఆదివాసీలకు రాష్ట్రంలో ఎలాంటి హక్కులు లేవనడం సరికాదన్నారు. ఏళ్ల తరబడిగా ఆదివాసీలు సాగు చేసుకుంటున్న పోడుభూములకు హక్కుపత్రాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేయడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. అనంతరం తహసీల్దార్ బి.భరణిబాబుకు వినతిపత్రం అందజేశారు. పార్టీ మండల కార్యదర్శి కొడా చరణ్, నాయకులు పాలెం చుక్కయ్య, రేగా ఆంద్రయ్య మునిగెల శివ శంకర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

‘ఆశ’ వర్కర్‌కు సన్మానం

అశ్వాపురం: ఆశ వర్కర్‌గా ఉత్తమ సేవలు అందించి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయి పురస్కారం లక్ష నగదు బహుమతి పొందిన మండల పరిధిలోని మొండికుంట గ్రామానికి చెందిన ఆశ వర్కర్ మండల కృష్ణవేణిని గురువారం సన్మానించారు. సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, వైద్యాధికారి డాక్టర్ సంకీర్తన, పంచాయతీ కార్యదర్శి సైదులు, మాజీ ఎంపీపీ మల్లారెడ్డి, ఏఎన్‌ఎంలు లలితకుమారి, నాగమణి, అంగన్‌వాడీ టీచర్లు, హెచ్‌ఎం కనకలక్ష్మి, పాల్గొన్నారు.

వర్గీకరణ హామీపై మాట తప్పిన బీజేపీ..

భద్రాచలంటౌన్: షెడ్యూల్ కులాల రిజర్వేషన్ల వర్గీకరణ చేస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన బీజేపీ వర్గీకరణ హామీపై మాట తప్పిందని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ అధికార ప్రతినిధి బొర్రా భిక్షపతి విమర్శించారు. మహాజన సోషలిష్టు పార్టీ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో గురువారం నుంచి భద్రాద్రి జిల్లా నిర్వహిస్తున్న యాత్ర ప్రారంభ సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే పార్లమెంట్ సమావేశాలలో న్యాయమైన వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించకుంటే బీజేపీ పార్టీ కార్యక్రమాలను రాష్ట్రంలో అడ్డుకుంటామని హెచ్చరించారు. ఏప్రిల్ 4న హైదరాబాద్ దిగ్బంధ కార్యక్రమాన్ని మాదిగ ఉపకులాలు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ అలవాల రాజా పెరియర్, ఆనందరావు, వెంకటేశ్వర్లు, అంజయ్య, వెంకటేశ్వర్లు, రవి, తిరుపతి, కృష్ణ, హుస్సేన్, కొండయ్య, కాంతారావు, వెంకటేశ్వర్లు, ప్రభాకర్, శ్రీను, రామచందర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

బూత్‌స్థాయి నుంచి బలోపేతం లక్ష్యం

ములకలపల్లి : బహుజన సమాజ్ పార్టీ(బీఎస్‌పీ)ని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేయడమే లక్ష్యంగా అధిష్టానం ఆదేశాల మేరకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు మడకం ప్రసాద్ అన్నారు. మండలకేంద్రంలో గురువారం పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మండల అధ్యక్షుడు సాధం శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా సమీక్ష సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జున్ను రవి, ట్రెజరర్ జి. దామోదర్, ఈసీ మెంబర్ ఇల్లెందుల శేషావతారం తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలి


మాట్లాడుతున్న ఎంపీపీ మట్ల నాగమణి

ములకలపల్లి : వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఎంపీపీ మట్ల నాగమణి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం జరిగిన సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహించి ఆమె మాట్లాడారు. కాగా వివిధ శాఖల మండల అధికారులు తమ ప్రగతి నివేదికలను సభకు చదివి వినిపించారు. సభలో వాపోయారు. తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీఓ ఆర్.చిన్ననాగేశ్వరరావు, కో–ఆప్షన్ సభ్యుడు జబ్బార్, వైస్‌ఎంపీపీ కొదుమూరి పుల్లారావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మహాసభను జయప్రదం చేయండి

దుమ్ముగూడెం: జీవో నెం3ని చట్టబద్ధత చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 11న మణుగూరులో నిర్వహించే జిల్లా మహాసభను జయప్రదం చేయాలని ఏటీఏ జిల్లా సంయుక్త కార్యదర్శి యస్.సత్యనారాయణ పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని రామచంద్రునిపేట ఆశ్రమ పాఠశాల నందు ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏటీఏ మండలాధ్యక్షుడు వాసం ఆదినారాయణ, వర్స వసంతరావు, తుర్రం ప్రేమ్ కుమార్, మట్ట రామారావు, గుండి లత, కాక శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

విస్తరణ పనులు పరిశీలన


పనులు పరిశీలిస్తున్న అధికారులు

దమ్మపేట : మండలపరిధిలోని అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ విస్తరణ పనులను జనరల్ మేనేజల్ మేనేజర్ సుధాకర్‌రెడ్డి, ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి పరిశీలించారు. గురువారం ఫ్యాక్టరీని సందర్శించి, పురోగతిపై సమీక్షించారు. క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి, సంతృప్తిని వ్యక్తం చేశారు. సకాలంలో పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. మేనేజర్లు కల్యాణ్, నాగబాబు పాల్గొన్నారు.